


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

గురువారం 12, ఫిబ్రవరి 2026





# ప్రశాంతంగా

## మున్సిపల్ ఎన్నికల పోలింగ్

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



2 లో..

- జిల్లాలోని 5 మునిసిపాలిటీలలో మొత్తం పోలింగ్ 82.50 శాతం నమోదు
- ఏదులాపురం మునిసిపల్ లోని పోలింగ్ స్టేషన్ ను క్షేత్రస్థాయిలో, కలెక్టరేట్ లోని వెబ్ కాస్టింగ్ మానిటరింగ్
- సెల్ నుండి మునిసిపల్ ఎన్నికల పోలింగ్ సరళిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం సూర్య బ్యూరో** మునిసిపల్ ఎన్నికల పోలింగ్ ఖమ్మం జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా, ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో 5 మున్సిపాలిటీలలోని 116 వార్డులకు జరిగిన పోలింగ్ లో మొత్తం 82.50 శాతం ఓటింగ్ నమోదైందని అన్నారు.

## కొత్తగూడెం కార్పొరేషన్ పై

# ఎగిరేది కంకి-కొడవలే!

-36కి పైగా డివిజన్లలో ఎర్రజెండా రెపరెపలు ఖాయం

-అధికార గర్వాన్ని అణచివేసిన ఓటరు..సిపిఐ అభ్యర్థుల గెలుపు తథ్యం



2 లో..



# పోలింగ్ ప్రశాంతం

- పోలింగ్ సమయం ముగిసినా క్యూలో ఉన్న ప్రతి ఓటరికి అవకాశం
- మొత్తం 73.60 శాతం నమోదు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్



2 లో..



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) -** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో సాయంత్రం 5 గంటల వరకు మొత్తం 73.60 శాతం పోలింగ్ నమోదైనట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్ తెలిపారు.

# సమ్మెతో కార్మిక ఐక్యత సత్తా చాటాలి

-సిఐటియు జిల్లా నాయకులు ఎంబీ నర్సారెడ్డి..
-అఖిలపక్ష కార్మిక సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం..



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్ )- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ కార్మిక కర్షక ఐక్యత సత్తా చాటే విధంగా ప్రతి కార్మికుడు నేడు జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు ఎంబి నర్సారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక చంద్రరావు భవనంలో జరిగిన అఖిలపక్ష కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. చికాగో నగరంలో జరిగిన వీరోచిత పోరాటంతో కార్మికులు తమ ప్రాణాలను బలిదానం చేసి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని మోది కాలరాస్తు 12 గంటల పని విధానాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. చేసే పనికి భద్రత లేకపోగా సమాన పనికి సమాన వేతనం కూడా అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాల స్థానంలో కోడ్లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను హరిస్తున్నారని దుయ్యబట్టారు. కార్మికులను వంచిస్తున్న మోదీ సర్కార్ కి బుద్ధి రావాలంటే అన్ని కార్మిక సంఘాలు ఒకతాటిపైకి వచ్చి ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన స్పష్టం చేశారు. నేడు జరిగే సార్వత్రిక సమ్మెలో అన్ని కార్మిక సంఘాలు పాల్గొని కార్మిక ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాలకు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాల నుండి కార్మిక మహా ప్రదర్శన ప్రారంభం అవుతుందని అన్నారు. ఈ మహా ప్రదర్శనలో కార్మిక సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పట్టణవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు గ్రామపంచాయతీ కార్మికులు షాప్ గుమస్తాల సంఘం ఫుట్పాత్ వర్తక సంఘం ప్రభుత్వ ప్రవేట్ అసంఘటిత కార్మికుల సభ్యులు స్కీం వర్కర్లు ఈ సమ్మెలో విధిగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అంతేకాకుండా ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న మోదీకి బుద్ధి రావాలంటే వ్యవసాయ కార్మికులు సైతం పెద్ద సంఖ్యలో సమ్మెలో పాల్గొనాలని కోరారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి సిఐటియు సీనియర్ నాయకులు నకిరేకంటి నాగరాజు అధ్యక్షత వహించగా ఎర్రం శెట్టి వెంకట రామారావు, కొలగాని రమేష్, అంబోజీరత్నం, ఏఐటీయూసీ నాయకులు సాధన పల్లి సతీష్, ఏడుకొండలు, ప్రజాపంథ మాస్ లైన్ నాయకులు కచ్చేలా కల్పన, మునిగేల శివప్రసాద్, వీఆర్ఎస్ కార్మిక విభాగం నాయకులు ప్రేమ్ కుమార్, ఐఎన్టియుసి నాయకులు సింగు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్‌లో స్వర్ణ పతకాన్ని గెలుచుకున్న లోహిత శ్రీ

- అభినందించిన మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు





దమ్మపేట సూర్య(మేజర్‌న్యూస్)- మండల పరిధిలోని పట్వారిగూడెం గ్రామానికి చెందిన కనకం లోహిత శ్రీ ఇటీవల పాల్వంచలో జరిగిన సీఎం కప్ ఆర్చరీ పోటీల్లో పాల్గొని అద్భుత ఆటను కనబరిచి మహిళల రికర్వ్ విభాగంలో స్వర్ణ పత కాన్ని గెలుచుకుంది. జిల్లాస్థాయి పోటీలలో అగ్రస్థానంలో నిలిచిన లోహిత్శ్రీ ని మాజీ జెడ్పిటిసి, ఉమ్మడి జిల్లా రాజకీయ సీనియర్ నాయకులు పైడి వెంకటేశ్వరరావు బుధవారం అభినందించారు.ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో ఆడేందుకు అర్హత సాధించి పట్వారి గూడెం గ్రామ పేరు ప్రఖ్యాతలను రాష్ట్రస్థాయిలో నిలబెట్టాలని ఆయన ఆకాంక్షించారు. ఈ క్రమంలోనే రాష్ట్రస్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయికి దిగి పుట్టిన ఊరుకు కన్న తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని అన్నారు. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన లోహిత క్రమశిక్షణతో కూడిన సాధనతో ఎన్నో విజయాలను ఆమె ఖాతాలో వేసుకోవాలని ఆయన హృదయపూర్వకమైన దీవెనలను అందజేస్తూ అభినందించారు. అభినందించిన వారిలో పట్వారి గూడెం గ్రామ పెద్దలతో పాటు మంత్రి తుమ్మల ముఖ్య అనుచరుడు, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు ఉన్నారు.

## పి టీఎం సమావేశాలకు హాజరు కావాలి

-సర్పంచ్ కొర్సా చంద్రలేఖ



ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-ప్రతి ఒక్క తల్లిదండ్రులు వారి పిల్లల కోసం నెలలో ఒకరోజు రోజుల్లో ఒక గంట కేటాయించి వారి ఎదుగుదలకు తోడ్పడాలని ములకలపల్లి సర్పంచ్ కొర్సా చంద్రలేఖ అన్నారు. బాలల హక్కుల సంరక్షణ పై బుధవారం ములకలపల్లి గుడ్ షెప్పర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బాలల హక్కుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలన్నారు. గ్రామాల్లోని ప్రతి ఒక్క చిన్నారులు పాఠశాలలకు వెళ్లేలా చూడాలన్నారు. బాలల హక్కుల సంరక్షణ కోసం గుడ్ షెప్పర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. పిల్లల నాయకత్వ లక్షణాలు పెంపొందించింది గాను శిక్షణ తరగతులు నిర్వహించడం వారి హక్కులను కాపాడేందుకు కృషి చేస్తున్నందుకు సిస్టర్స్ ను అభినందించారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి రవి, వార్డు సభ్యులు, పిల్లల తల్లిదండ్రులు, గుడిసెపాడు సిస్టర్స్ ఉదయ, దీప్తి, రాజ్యం, సిబ్బంది సాగర్, సుజాత, బాలరాజు, నాగరాజు, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

- కుటుంబ సభ్యులతో పోలింగ్ స్టేషన్కు వెళ్లి ఓటు వేసిన కాపు దంపతులు



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మున్సిపల్ మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, టీబీజీకేఎస్ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ కుటుంబం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కుటుంబ సమేతంగా 15వ డివిజన్ పోలింగ్ బూత్ నంబర్ 48లో ఓటు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కుమారులు కాపు జెనిత్, కాపు నవనీత్ ఓటేశారు.

## కార్పొరేషన్'లో ఓటు హక్కును వినియోగించుకున్న సాబీర్ పాషా



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. 26వ డివిజన్ పరిధిలో ఓటు ఉన్న ఆయన సింగరేణి స్కూల్లో తన ఓటును వేశారు. సిపిఐ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఉదయం నుంచి అన్ని పోలింగ్ బూతుల సమీపంలో పార్టీ శ్రేణులకు ధైర్యాన్ని నింపుతూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ వ్యాప్తంగా 36కు పైగా స్థానాల్లో సిపిఐ విజయం సాధిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రామవరం ఏరియాలోని పోలింగ్ బూతుల వద్ద పోలీసులు అతి ఉత్సాహాన్ని ప్రదర్శిస్తుండడంతో ఆయన అసహనాన్ని వ్యక్తం చేశారు. అంతేగాక ఒకానొక దశలో సిపిఐ కాంగ్రెస్ కార్యకర్తల మధ్య పెద్ద ఎత్తున వాగ్వాదం చోటు చేసుకోవడంతో అది తీవ్ర రూపం దాల్చకుండా ఆయన తనదైన శైలిలో వ్యవహరించారు.

## పెట్రోలు బంక్ ధ్వంసం

-ఆరుగురు వ్యక్తుల అరెస్ట్..రిమాండ్ కు తరలింపు

మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- మణుగూరు పోలీసు స్టేషన్ పరిధిలోని విజయనగరం గ్రామం ప్రధాన రహదారిపై ఉన్న ప్రభుత్వ గిరిజన సహకార సంస్థ పెట్రోలు బంక్ ను ఆదివారం రాత్రి ఆరుగురు వ్యక్తులు ధ్వంసం చేశారు.విచారణ చేపట్టి డీఎస్పీ రవీందర్ రెడ్డి ఆదేశాల ప్రకారం బుధవారం వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు మణుగూరు సి ఐ పాటి నాగబాబు ఒక ప్రకటనలో తెలిపారు.



## ఉపాధి కూలీలకు పలుగు...పారా పంపిణీ



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలోని టేకులపల్లి పంచాయతీ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కూలీలకు పలుగు,పార, బొచ్చలు టేకులపల్లి సర్పంచ్ బోడ బాలు నాయక్ చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు. టేకులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కార్మికుల 30 గ్రూపులకు 30 గడ్డ పారలు,60 పారలు,90 బొచ్చలు బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉప్పు దీప్తి ఉప సర్పంచ్ వసంత, వార్డు సభ్యులు జీజ, సుజాత, రామకృష్ణ, కిరణ్, గణేష్, ఉషా, కోక, కోటేశ్వరరావు, బాబురావు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## అసమాన వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలి

- ఐక్య రైతు సంఘం జిల్లా నాయకులు రాము..



దమ్మపేట, సూర్య(మేజర్‌న్యూస్)- భారత్ అమెరికాల మధ్య జరిగిన అసంబద్ధ బడం బడికను వెంటనే రద్దుచేయాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అమ ర్లపూడి రాము కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఒక ప్రకటనలో ఆయన తెలియజేస్తూ భారత్ అమెరికాల మధ్య జరిగిన ఒప్పందాన్ని నేడు జరిగే దేశవ్యాప్త సర్వత్రిక సమ్మెకు అఖిలభారత ఐక్య రైతు సంఘం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సంపూర్ణంగా మద్దతు ఇస్తుందని ఆయన తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ట్రంప్ ఆంక్షలకు లొంగి భారత్ అమెరికాల మధ్య అసంబద్ధ ఆదంబడికపై సంతకం చేశారని ఈ ఒ దంబడికను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒప్పందాలపై వెనకడుగు వేయకపోతే అన్ని రకాల ప్రజాసంఘాలను ఏకం చేసి భారీ ఆందోళనలను చేపడతామని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# సీతారామ ప్రాజెక్టు అక్రమ మట్టి తో లోకాలను వెంటనే అపాలి

**-అక్రమ మట్టి తోలకాలకు అనుమతి ఇస్తున్న అధికారుల పై చర్యలు తీసుకోవాలి**
**-తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి వూకంటి రవికుమార్ డిమాండ్.**




ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- సీతారామ ప్రాజెక్టు నుంచి అక్రమ మట్టి తోలకాల పై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి వూకంటి రవికుమార్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రము లోని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఇంచార్జీ తాహశీల్దార్ భాగ్యలక్ష్మి కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు... రాత్రి సమయంలో పూసుగూడెం సీతారామ కాలువ నుంచి అక్రమంగా భద్రాచలం కు తరలిస్తున్నారని, అక్రమ దారులు మట్టి తోలకాల అధికారుల కనుసన్నలలో నడుస్తున్నాయని ఆరోపించారు. గత రెండు సంవత్సరాలుగా మాధారం ఎర్ర చెరువు,పాములేరు,తాళ్ళాపాయి వాగులు, అక్రమ మట్టి, ఇసుక తరలింపు కారణంగా వాగులు చెరువులు కుంటలు కొట్టుకుపోయి రైతాంగానికి వ్యవసాయ సీజన్ లో సాగు నీరు అందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మాధారం చెరువు కు గండి పడి మాధారం రైతులకు రెండో పంటకు సాగు నీరు అందక పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇసుక, మట్టి అక్రమ దందా అక్రమ దారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ మట్టి తో లోకాల లారీలు, వాహనాలను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ మట్టి తోలకాల పై జిల్లా స్థాయి అధికారులు వెంటనే స్పందించి విచారణ జరిపి అక్రమ దారులపై తక్షణమే చర్యలు తీసుకోని యోడల రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులను పెద్ద ఎత్తున సమీకరించి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చనగాని వినోద్, ముదిగొండ రవి,బోమ్మగాని శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మెకు దూరంగా ఉండండి

**-లక్ష్య సాధనకు సహకరించండి**
**-జి ఎం దుర్గం రామచందర్**




మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)- జాతీయ కార్మిక సంఘాలు గురువారం తలపెట్టిన ఒక్క రోజు టోకెన్ సమ్మెకు సింగరేణి ఉద్యోగులు మరియు కాంట్రాక్ట్ ఉద్యోగులు దూరంగా ఉండాలని ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ పత్రిక ప్రకటనలో తెలిపారు.2025-26 ఆర్థిక సంవత్సరం దగ్గర పడుతున్న క్రమంలో ఉత్పత్తి లక్ష్యాలు సాధించే దిశగా సింగరేణి వెళుతున్న ఈ తరుణంలో సమ్మెల వలన ఉత్పత్తికి అంతరాయం ఏర్పడుతుందన్నారు. పైగా సమ్మె డిమాండ్లు సింగరేణి సంస్థ పరిధిలోనివి కావని, సింగరేణి సంస్థ పరిష్కరించే సమస్యలు కావని, సింగరేణి సంస్థ పరిధిలోని సమస్యలైతే చర్చల ద్వారా పరిస్కరించుకొనే అవకాశం ఉండేదన్నారు. అవి కేంద్ర ప్రభుత్వ పరిధిలోని పరిష్కరించే సమస్యలని తెలిపారు.కావున విజ్ఞులైన సింగరేణి ఉద్యోగులు మరియు కాంట్రాక్ట్ ఉద్యోగులు ఈ వాస్తవాన్ని గ్రహించి సమ్మెకు దూరంగా ఉండాలని వారు కోరారు. అలాగే 2025-26 వార్షిక లక్ష్యాల సాధనకు దాదాపుగా 49 రోజుల సమయం మాత్రమే ఉందని, ఇప్పటికే ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి మరియు ఓవర్ బర్డెన్ తొలగింపు కొంత వెనుకబడి ఉన్నామని.. ఉత్పత్తి లక్ష్యాలు కుంటు పడకుండా బిటిపిఎస్, హెవీ వాటర్ ప్లాంట్ మరియు అనేక పరిశ్రమలకు మనం సరఫరా చేస్తున్న బొగ్గు రవాణాలో ఆటంకం కలుగకుండా ఉండాలంటే నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరుపడానికి సమ్మెలకు దూరంగా ఉండాలని కోరారు.ఒక్క రోజు సమ్మె వల్ల కంపెనీకి సుమారు రూ.77 కోట్ల ఉత్పత్తి నష్టం జరుగుతుందని, కార్మికులు సుమారు రూ. 12 కోట్ల ఆదాయాన్ని కోల్పోతారన్నారు.మణుగూరు ఏరియా బొగ్గు ఉత్పత్తి లక్ష్యమైన 114.90 లక్షల టన్నులు సాధించుటకు ఈ సమ్మె చేయుట వలన ఆటంకం ఏర్పడే అవకాశం ఉన్నదని, మన మణుగూరు ఏరియాలో ఇప్పటికే బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనాలు 6.97 లక్షల టన్నులు వెనుకబడి ఉన్నామన్నారు.కావున సింగరేణి ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు, ఉద్యోగులు మరియు కాంట్రాక్ట్ ఉద్యోగులు ఈ నెల 12వ తేదీన జాతీయ సంఘాలు తలపెట్టిన ఒక్క రోజు టోకెన్ సమ్మెలో పాల్గొనకుండా యధావిధిగా తను తమ విధులకు తప్పక హాజరు కావాలని జి ఎం కోరారు.

## రక్షణ సువార్త సభలకు ఉచిత ఆటో సర్వీస్ సేవలు సద్వినియోగం చేసుకోండి




ఆళ్లపల్లి సూర్య (మేజర్ న్యూస్ )- ఆళ్లపల్లి మండల పాస్టర్స్ ఫెలోషిప్ సహకారంతో మండల కేంద్రంలో శాంతి విద్యనికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల్లోని శనివారం ఆదివారం, రెండ్రోజులపాటు సాయంత్రం 6:30 గంటలకు జరిగే ఐక్యత క్రైస్తవులు సువార్త సభలకు ఉచిత ఆటో సర్వీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పునీత పేతురు పౌలు దేవాలయ రోమన్ కతోలిక మిషన్ విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ సిద్దల జేసు ప్రసాద్,అరుణ్,సిఎస్ఐ పాస్టర్ గుజ్జర్లపూడి ఏసుపాదం,మండల ఫెలోషిప్ అధ్యక్షులు అశోక్ అన్నారు. మండల పరిధిలోని మర్కోడు గ్రామానికి చెందిన ఇనుముల ఇందుకుమార్ సొంత ఆటోను సువార్త సభలకు స్వచ్ఛందంగా ఉచిత సేవలను సద్వినియోగపరుచుకోవాలని కోరారు. మండల వ్యాప్తంగా జిన్నేలగూడెం మర్కోడు,పెద్దూరు, నడిమిగూడెం, బోడయికుంట,జాకారం, సుద్దరేవు,సంధిబంధం, కిచ్చెనపల్లి,చంద్రాపురం, పాతూరు,సీతానగరం, రాఘవాపురం, బండారిగూడెంఇప్పనపల్లి,రామంజిగూడెం తీగలంచ, పాతూరు గ్రామాలలోని క్రైస్తవ భక్తులు విశ్వాసులు ఇనుముల ఇందుకుమార్ సొంత ఆటో ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పించడం ఇనుముల ఇందు కుమార్ సేవగుణం మానవత్వానికి గర్వకారణమన్నారు. ఈ ప్రత్యేక సువార్త ప్రార్థనలకు ముఖ్యఅతిథులుగా దైవజనులు విశాఖపట్నం నుండి గుడ్ మార్నింగ్ హోలీ స్పిరిట్ ప్రే టీమ్ వారిచే ప్రత్యేక స్వస్థత ప్రార్థనలు, ఆరాధనలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈనేపథ్యంలో ఉమ్మడి గుండాల,ఆళ్లపల్లి మండలాల్లోని క్రైస్తవ భక్తులకు,ప్రజలకు ప్రత్యేక సందేశాన్ని అందించనున్నారని తెలిపారు.మండల కేంద్రంలో ఆధ్యాత్మిక రక్షణ సువార్త సభకు పంచాయతీలు, గ్రామాల్లోని క్రైస్తవ విశ్వాసులు జరిగే రక్షణ సువార్త సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**-పోలింగ్ సరళిని పరిశీలన**

కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)- మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. కొత్తగూడెం,ఇల్లందు అశ్వరావుపేటలలోని పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సరళని పరిశీలించి అక్కడ విధుల్లో ఉన్న అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాలతో పాటు ఇల్లందులో స్ట్రాంగ్ రూమ్ ల వద్ద బందోబస్తును పరిశీలించారు.మూడు మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.

## ఉపాధి హామీ కూలీలకు పార,గడ్డపార లను అందించిన సర్పంచ్ కొరసా రమేష్






జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) - మండలంలోని అనంతారం గ్రామంలోని ఉపాధి హామీ పథక కూలీలకు గ్రామ సర్పంచ్ కొరసా రమేష్ పార గడ్డపార,గమేలా లను పంపిణీ చేసారు.బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామానికి చెందిన ఉపాధి కూలీలకు పనిముట్లను అందించారు.అనంతారం గ్రామ క్రీడా ప్రాంగణాన్ని డోజర్ సాయంతో శుభ్రం చేయించారు. గ్రామంలోని యువత క్రీడల్లో రాణించాలని,గ్రామస్థాయి నుంచి జిల్లా,రాష్ట్రస్థాయి జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని సర్పంచ్ రమేష్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గరిడేపల్లి శైలజ,ఉపసర్పంచ్ కుంజా రవికుమార్,ఫీల్డ్ అసిస్టెంట్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు టిపిటిఎఫ్ సంపూర్ణ మద్దతు

**-టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు**



ఆళ్లపల్లి సూర్య (మేజర్ న్యూస్ )-నేడు జరగనున్న కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాలు చేస్తున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు తెలంగాణ పోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ టిపిటిఎఫ్ పక్షాన మద్దతు తెలుపుతున్నామని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి హరిలాల్, జోగా రాంబాబు మీడియా మిత్రులతో ఓ ప్రకటనలో తెలిపారు.కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్దించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వలోని వివిధ రంగాల్లో కొనసాగుతున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి, శాశ్వత ప్రతి పాదికన ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని,విద్య వైద్య రంగాలలో ప్రైవేటీకరణను, కార్పొరేటీకరణను నిరోధించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రికసమ్మెను విజయవంతం చేయాలని కార్మికులను కోరారు.


# మున్సిపల్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న

## ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: సత్తుపల్లి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా స్థానిక శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బుధవారం తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. సత్తుపల్లి మున్సిపాలిటీలోని స్థానిక పోలింగ్ కేంద్రం లో ఆమె తన ఓటు వేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అనేది అత్యంత శక్తివంతమైన ఆయుధమని, ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. పట్టణ అభివృద్ధిలో పౌరుల భాగస్వామ్యం ఓటు ద్వారానే మొదలవుతుందని ఆమె పేర్కొన్నారు.ఓటు వేయడానికి ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా ముందుకు రావాలని, ముఖ్యంగా యువ ఓటర్లు తమ భవిష్యత్తు కోసం ఓటు వేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: ఖమ్మం జిల్లా సత్తుపల్లి మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు.జేవిఆర్ డిగ్రీ కళాశాల పోలింగ్ కేంద్రానికి చేరుకుని కుటుంబ సభ్యులతో కలిసి 12 వ వార్డులో ఉన్న తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని సండ్ర వెంకట వీరయ్య పిలుపునిచ్చారు.

# గుర్తు తెలియని మృత దేహానికి అంత్యక్రియలు నిర్వహించిన అన్నం సేవా ఫౌండేషన్



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): ఖమ్మం రూరల్ పోలీస్ పరిధిలోని ముత్తగూడెం గ్రామ డబల్ బెడ్ రూమ్ దగ్గర సాగర్ కాలంలో ఈ నెల 7వ తేదీన గుర్తు తెలియని వృద్ధ మహిళ శవం సాగర్ కాలవలో లభ్యం కాగా ఖమ్మం పోలీసులు ప్రభుత్వ వైద్యశాల మార్చురిలో భద్ర పరిచారు.ఇప్పటివరకు మృతదేహం కొరకు ఎవరూ రానందున అనాధ శవంగా భావించిన ఖమ్మం రూరల్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం చేయించి మృతదేహాన్ని అంత్యక్రియలు నిర్వహించడానికి ఖమ్మం నగరానికి చెందిన అన్నం ఫౌండేషన్ కి లిఖితపూర్వకంగా అనుమతించారు. పోలీసులు, వైద్య సిబ్బంది సమక్షంలో అన్నం ఫౌండేషన్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని గౌరవప్రదంగా మృతదేహాన్ని తెల్ల వస్త్రంలో చుట్టి పూల పూలదండలు గౌరవించి నగరంలోని బల్లేపల్లి వైకుంఠ ధామానికి మృతదేహాన్ని తరలించి దహన సంస్కారం చేసిన అన్నం ఫౌండేషన్ ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వైరా మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరేయటం ఖాయం

## - ఎమ్మెల్యే మాలోత్ రాందాస్



వైరా సూర్య ఆర్ సి:-- ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ ఐదో వార్డు పోలింగ్ బూత్ లో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఓటు హక్కు వినియోగించుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీలో జరిగిన మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ జండా ఎగరవేయటం ఖాయమని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్కు పట్టం కట్టారని అన్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కు సారథ్యంలో పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు పేదల కోసం కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ వృద్ధులకు వికలాంగులకు పెన్షన్లు మహిళలకు వడ్డీ లేని రుణాలు ఉచిత బస్సు ఉచిత విద్యుత్ రైతులకు రుణమాఫీ రైతుబంధు పథకం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని అన్నారు ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు అందే విధంగా కృషి చేస్తామని తెలిపారు తెలంగాణలో జరిగే మున్సిపల్ కార్పొరేషన్లు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆయన అన్నారు వైరా మున్సిపాలిటీ 20 వార్డులకు 20 కాంగ్రెస్ గెలుచుకు తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ మాజీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు శీలం వెంకట నర్సిరెడ్డి డాక్టర్ కాపా మురళీకృష్ణ కౌన్సిలర్ అభ్యర్థులు డాక్టర్ చంద్రకళ మిట్టపల్లి రాఘవరావు పాల్గొన్నారు

# "త్రివేణి"లో ఎస్ ఎఫ్ ఐ టాలెంట్ టెస్ట్ పేపర్ ఆవిష్కరణ





ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగర కేంద్రంలో త్రివేణి పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ పేపర్ ఆవిష్కరణ జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కిమ్స్ హాస్పిటల్, వైద్యురాలు యార్లగడ్డ రజిత మరియు త్రివేణి పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ పేపర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథి రజిత మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు విద్యార్థులకు పరీక్షల పైన ఉన్న భయాన్ని పోగొట్టడం కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయం అని తెలియజేశారు అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులు ఈ అధునాతన కాలంలో పోటీ ప్రపంచానికి అనుగుణంగా తమ తెలివితేటలు పెంచుకోవాలని విజ్ఞానవంతులుగా మేధావులుగా తయారవ్వాలని తెలిపారు. జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై పోరాడటమే కాకుండా విద్యార్థులను మార్చిలో జరగబోయే పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధులుగా చేయడం కోసం ఈ టాలెంట్ టెస్ట్ పట్టణ మరియు మండల స్థాయి లలో నిర్వహించడం జరుగుతోంది.. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఈ టాలెంట్ టెస్ట్ పిల్లలకి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని , ఎగ్జామ్స్ పట్ల వారికున్న భయాన్ని పోగొట్టుకోవడానికి, అలాగే వారి యొక్క సృజనాత్మకతను పరీక్షించుకోవడానికి ఇట్లాంటి టాలెంట్ టెస్టులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని విద్యార్థిని విద్యార్థులు అంతా ఈ చక్కని అవకాశాన్ని వినియోగించుకోవాలని, అలాగే గత 40 సంవత్సరాలుగా ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మరియు జిల్లా కమిటీ వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ పేపర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు సంగీత, జిల్లా సహాయ కార్యదర్శి సాత్విక, జిల్లా కమిటీ సభ్యురాలు సింధు, అలాగే జిల్లా కమిటీ సభ్యులు శ్రీనాథ్ ,లోకేష్ ,రమణ, లోహిత్ కుమార్, సాయి గోపి, హరిక ,అశోక్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# మండాలపాడు నుండి ఏరుగట్ల రోడ్డు మరమ్మతులు


## - ముందస్తు చర్యలు చేపట్టిన సర్పంచ్ గాయం.



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.... నీలాద్రి మహాశివరాత్రి జాతర పురస్కరించుకొని మండాలపాడు నుండి ఎరుగట్ల మీదుగా నీలాద్రీశ్వర ఆలయానికి వెళ్ళే రోడ్డు మరమ్మతులు చేపట్టారు. మండాలపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ గాయం రమేష్ రోడ్డు పనులను పర్యవేక్షించారు. మండాలపాడు నుండి ఎరుగట్ల వరకు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలను డోజర్ల సహాయంతో తొలగించి, రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించారు. వాహనదారులకు ఇబ్బంది లేకుండా గుంతలమయంగా మారిన రోడ్డుకు అత్యవసర మరమ్మతులు చేపట్టారు.?ఈ సందర్భంగా సర్పంచ్ గాయం మాట్లాడుతూ.. నీలాద్రిలో మహాశివరాత్రి జాతర సందర్భంగా ముందస్తు చర్యల్లో భాగంగా వాహనదారులకు ఇబ్బంది లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామస్తులు భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

# హోరాహోరీగా సాగిన సత్తుపల్లి మున్సిపల్ ఎన్నికల ఓటింగ్

## - ప్రశాంతమైన వాతావరణంలో ముగిసిన మున్సిపాలిటీ ఎన్నికలు







**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** సత్తుపల్లి మునిసిపాలిటీలో బుధవారం నాడు హోరా హోరీ గా ఎన్నికల ఓటింగ్ కార్యక్రమం జరిగింది. సత్తుపల్లి మునిసిపాలిటీలోని 23 వార్డులలో మున్సిపల్ ఎన్నికల ఓటింగ్ జరిగింది. మొత్తం ఓట్లు 28, 830 ఉండగా వాటిలో పురుషులు, 13620 మంది మహిళలు, 151 95 మంది ఇతరులు ఉన్నారు. ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. పోలింగ్ కేంద్రాల దగ్గర పోలీసులు గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయమైన సంఘటన జరగకుండా ఉండేందుకు ఏ సి పి వసుంధర యాదవ్ నేతృత్వంలో పోలీసులు గట్టి భద్రతను కొనసాగిస్తున్నారు. మున్సిపాలిటీలో 23 వార్డు లకు గాను మొత్తం పోలింగ్ అయిన ఓట్లు 22326 గా నమోదు కాగా 77.44% శాతంగా ఓట్లు వినియోగించుకున్నారు. తదుపరి ప్రక్రియ 13 వ తారీకు శుక్రవారం నాడు జరిగిన ఓటింగ్ కౌంటింగ్ చేసి ఎవరు విజేతలుగా నిలిచారు అనేది తెలియజేస్తారు .

# మధిరలో ముగిసిన పోలింగ్.. అత్యధిక స్థానాలు ఎవరికంటే?

- ఓటర్లు ఎవరికి పట్టం కట్టారో రేపు తేలనుంది.
- 22 వార్డులలో 25,679 మంది ఓటర్లు....
- 20,000 మంది ఓటు హక్కును వినియోగం
- పోలింగ్ మూసే సమయానికి 77.88శాతం ఓటింగ్ నమోదు.




**మధిర, సూర్య (మేజర్ న్యూస్ )**

మునిసిపల్ ఎన్నికల సందర్భంగా మధిర మున్సిపాలిటీ లో 22 వార్డులకు బుధవారం ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం 5 గంటలతో ముగిసింది. 5 గంటలలోపు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. పోలింగ్ సరళి తొలుత ప్రశాంతంగా ప్రారంభమైనప్పటికీ పోలింగ్ ముగిసే సమయానికి ఎన్నికల వాతావరణం రసవత్తంగా సాగింది. సమస్యాత్మక ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీగా పోలీసు బలగాలను మోహరించారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి సిపిఐ సిపిఎం మధ్య గట్టి పోటీ నెలకొన్న ఈ ఎన్నికల్లో, స్థానిక సమస్యలే ప్రధాన అజెండాగా ఓటర్లు తమ తీర్పును బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తం చేశారు. ఈ ఎన్నికలకు సంబంధించిన ఓట్లు లెక్కింపు ఈ నెల 13 వ తేదీన జరగనుంది.

**బ్యాలెట్ బాక్సుల్లో అభ్యర్థుల భవిష్యత్:**

మధిర మున్సిపాలిటీలో తమ జెండా ఎగరేసేందుకు ప్రధాన పార్టీలు నువ్వా నేనా అన్నట్లు ప్రచార పర్వాన్ని సాగించాయి. ప్రత్యర్థులపై మాటల తూటాలు వదులుతు రాజకీయాన్ని రక్తికట్టించాయి. వాదనలు, సవాళ్లతో మొదలైన ప్రచార విలువలకు తిలోదకాలు దిద్దుతూ తిట్లపురాణాల వరకు చేరుకుంది. పార్టీల వ్యూహాలు, హామీలు, ప్రచార సరళిని అంతా గమనించిన ఓటర్లు పార్టీల భవిష్యత్ ను, అభ్యర్థుల అదృష్టాన్ని ఓటు రూపంలో బ్యాలెట్ బాక్కుల్లో నిక్షిప్తం చేశారు. ఓటర్లు ఎవరికి పట్టం కట్టారో రేపు తేలనుంది. మొత్తం 22 వార్డులలో 25,679 మంది ఓటర్లు ఉండగా 20,000 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మధిర మున్సిపాలిటీలో పోలింగ్ మూసే సమయానికి 77.88 శాతం ఓటింగ్ నమోదయింది. ఖమ్మం జిల్లాలోని 5 మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల పోలింగ్ శాతం లో మధిర నాలుగో స్థానంలో ఉంది.

**అత్యధిక స్థానాల్లో...**

మధిర మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాల్లో గెలవనున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సులను సీల్ వేసి పోలీసులు భారీ భద్రత నడుమ మధిర పాలిటెక్నిక్ కళాశాల స్ట్రాంగ్ రూమ్ కి తరలించారు. ఈ ఎన్నికను ప్రధాన పార్టీలన్నీ అత్యంత ప్రతిష్టాత్మకంగాతీసుకున్నాయి.

# పెన్షనర్స్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

## -పిఆర్పిఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులుగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన పెన్షనర్స్ బకాయిలను వెంటనే విడుదల చేసి ఆ కుటుంబాలని ఆదుకోవాలని పిఆర్పిఏ జిల్లా కన్వీనర్ వై వి కోరారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శ్రీరామ్ హిల్స్ లో నివాసముంటున్న పెన్షనర్స్ కు పి.ఆర్.పి. ఏ సభ్యత్వం ను అందజేశారు. ఈ సందర్భంగా 2024 తర్వాత ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులను ఇంటిదగ్గర కలిసినప్పుడు ఆర్థికంగా వారు పడుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలియజేసి, భావోద్వేగానికి లోనవుతున్నట్లు వైవి తెలియజేశారు. ఏ ప్రాంతానికి వెళ్ళినా పెన్షనర్లు పిఆర్పిఏ లో పెద్ద సంఖ్యలో సభ్యత్వం తీసుకుంటున్నట్లు జిల్లా కన్వీనర్ వైవి తెలిపారు. ఉద్యోగ విరమణ పొంది రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ వారికి రావలసిన బకాయలను ఇవ్వకపోవడం వల్ల, పెన్షనర్లు ఆర్థిక ఇబ్బందులతో తీవ్రంగా మనోవేదన చెందుతున్నారని తెలిపారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ చూపి బకాయిలను వెంటనే అందజేయాలని లేనిచో ప్రత్యేక కార్యచరణ ప్రకటించనున్నట్లు వై వి తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ పి. కొండలరావు , సూర్యదేవర అప్పారావు, పుల్లయ్య, వివి, వి శ్రీనివాస్ రెడ్డి, కొత్త శ్రీనివాసరావు, చల్లా శ్రీనివాసరావు, వి. జగన్మోహన్రావు, ఎం కాంతారావు, హమీద్, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు...

# గౌడ జన హక్కుల పోరాట సమితి మండల కమిటి ఎన్నిక

## -మండల కమిటి అధ్యక్షుడుగా గునగంటి రామమూర్తి గౌడ్



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ) మండల కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో నూతన కమిటి ని ఎన్నుకున్నారు. మండల కమిటి అధ్యక్షుడు గా గునగంటి రామమూర్తి గౌడ్,ఉపాధ్యాక్షు లు గా పోలంపల్లి వీరయ్య,గడ్డం కుమారస్వామి,ప్రధాన కార్యదర్శి గా దంతాల రవిగౌడ్,కార్యదర్శులు గా బీసు వీరయ్య గౌడ్, అధికార ప్రతినిధి గా కొండా ధనయ్య,సోషల్ మీడియా కన్వీనర్ గా అనంతు నాగేందర్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ గా సమ్మెట యుగంధర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరికి జిల్లా అధ్యక్షుడు బండి నాగేశ్వరరావు నియమాకపు పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో చావా ముత్యాలరావు,రవిశంకర్ పాల్గొన్నారు.

# శివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన కార్పొరేటర్ మేడ





**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ఖమ్మం నగరం బోనకల్ రోడ్డు లోని ధంసలాపురం లోని పురాతనమైన శివాలయంలో ఈనెల 16వ తేదీన జరిగే శివరాత్రి మహోత్సవ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మేడ వెంకటేశ్వర్లు బుధవారం పరిశీలించారు. మున్సిపల్ సిబ్బందితో దేవాలయం చుట్టుపక్కల ప్రాంతం అంతా శుభ్రం చేయించి ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి వేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మేడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆది దంపతులైన శివపార్వతుల కళ్యాణం చేసేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. శివరాత్రి నాడు ప్రాత కాలము నుండి ప్రత్యేక పూజలు ఉంటాయని శివునికి అభిషేకాలతో పాటు విశిష్ట పూజ కార్యక్రమాలు యునిర్వహించినట్లు ఆయన తెలిపారు. మున్సిపాలిటీ జవాన్ రమేష్ పాల్గొన్నారు ఈ పూజా కార్యక్రమాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తమ భక్తి భావనను చాటుకోవాలని కోరారు.

# నేలకొండపల్లికి నేడు కోదండరామ్ రాక



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ జన సమితి వ్యవస్థాపకులు కోదండరామ్ గురువారం నేలకొండపల్లి లో పర్యటించనున్నట్లు జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...పర్యటన వివరాలను వెల్లడించారు. టీజెఎస్ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు జరిగే ర్యాలీ లో పాల్గొంటారని తెలిపారు. కూసుమంచి రోడ్ లో ఏర్పాటు చేసిన నూతన జెండా ను ఆవిష్కరిస్తారని తెలిపారు. అనంతరం స్థానిక భక్తరామదాసు ధ్యాన మందిరం ను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని ప్రకటించారు. 11 గంటలకు నేలకొండపల్లిలో జరిగే పాలేరు నియోజకవర్గం స్థాయి జనరల్ బాడీ సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. కోదండరాం తో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్ కుమార్,జిల్లా ఇన్చార్జి గోపగాని శంకర్ రావు తదితరులు పాల్గొంటారని తెలిపారు.

సూర్య www.suryaa.com
గురువారం 12 ఫిబ్రవరి 2026

# ప్రశాంతంగా ముగిసిన ఐదు మున్సిపాలిటీల ఎన్నికల ప్రక్రియ

### –పోలింగ్ సరళి, పోలీస్ బందోబస్త్ పరిశీంచిన పోలీస్ కమిషనర్





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**
జిల్లాలో కొనసాగుతున్న ఐదు మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఎదులాపురం, వైరా, కల్లూరు, మధిర, సత్తుపల్లి మున్సిపాలిటీలో కొనసాగుతున్న ఎన్నికల నేపథ్యంలో పలు పోలింగ్ స్టేషన్లను పోలీస్ కమిషనర్ సందర్శించారు. పోలీస్ బందోబస్త్ ఎన్నికల భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు, రామానుజం, కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తో పోలింగ్ పక్రియ, బందోబస్త్ ఏర్పాట్లపై చర్చించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్ పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకుఅవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకోవాలని, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు శాంతియుతవాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు.

# క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో పోలీస్ బందోబస్త్‌ను పర్యవేక్షిస్తున్న

### అడిషనల్ డీసీపీ లా&అర్డర్







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
వైరా మున్సిపాలిటీలో కొనసా గుతున్న ఎన్నికల నేపథ్యంలో పలు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను అడిషనల్ డీసీపీ (లా ఆర్డర్) ప్రసాద్ రావు సందర్శించి పోలీస్ బందో బస్త్ పర్యవేక్షిస్తున్నారు. పల్లి పాడు లో ఎన్నికల భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్ పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకుఅవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకోవాలని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు శాంతియుతవాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఏదులాపురం మున్సిపల్ ముగిసిన పోలింగ్ .. .85.35% నమోదు





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఏదులాపురం మున్సిపాలిటీలో జరిగిన ఓటింగ్ ప్రక్రియ ముగిసింది. మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 32 వార్డులకు గాను ఒక వార్డు ఏకగ్రీవం కావడంతో 31 వార్డులకు బుధవారం పోలింగ్ జరిగింది. 31 వార్డుల పరిధిలో మొత్తం 32 వార్డులకు గాను ఒక వార్డు ఏకగ్రీవం కావడంతో 31 వార్డులకు బుధవారం పోలింగ్ జరిగింది. 31 వార్డుల పరిధిలో మొత్తం 43,811 మంది ఓటర్లు ఉండగా వారిలో సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి గాను 37,391 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 177 మంది కాగా మహిళా ఓటర్లు 1,962 మంది ఉన్నారు. మొత్తం మున్సిపాలిటీ పరిధిలో 85.35% పోలింగ్ నమోదైనట్లు సంబంధిత అధికారులు ప్రకటించారు.వార్డు నెంబర్ 20 పరిధిలోని 44వ పోలింగ్ కేంద్రంలో 96.3% పోలింగ్ నమోదు కాగా అత్యల్పంగా 22వ వార్డు 47వ పోలింగ్ కేంద్రంలో 66.98% పోలింగ్ నమోదు జరిగింది. ఈ నెల 13వ తేదీన ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ప్రియదర్శి మహిళా కళాశాలలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగనుంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ ఆధ్వర్యంలో పోలీసు అధికారులు భారీ బందోబస్తు చేపట్టడంతో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది.

# జిల్లాలో అధికార దుర్వినియోగం

### – 'ఓటు చోరీ' ఆరోపణల అసలు ముఖం బహిర్గతం



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా ఖమ్మం జిల్లా పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ జరుగుతున్న ఓటింగ్ ప్రక్రియను పరిశీలించామని బీజేపీ తెలంగాణ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు తెలిపారు. పోలింగ్ సరళి, ఓటర్ల హాజరు, ఎన్నికల నిర్వహణలో చోటుచేసుకుంటున్న అనుమానాస్పద పరిణామాలపై అభ్యర్థులతో కలిసి సమగ్రంగా వివరాలు సేకరించినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "దేశవ్యాప్తంగా కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ 'ఓటు చోరీ' అంటూ బీజేపీపై తీవ్ర ఆరోపణలు చేస్తూ విషప్రచారం నిర్వహించారు. జిల్లాకు చెందిన మంత్రి ప్రభుత్వ ఉద్యోగులతో నిర్వహించిన కాన్ఫరెన్స్ కాల్‌కు సంబంధించిన ఆడియో వెలుగులోకి రావడం ప్రజాస్వామ్యానికి తీవ్రమైన హెచ్చరిక అని పేర్కొన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఎన్నికల డ్యూటీలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులను ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా ప్రభావితం చేయడం జరిగి ఉంటే, అది కేవలం నైతిక తప్పిదం కాదు అది ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచే ప్రమాదకర చర్య అని విమర్శి ంచారు.ప్రభుత్వ జీతం తీసుకుంటూ, ఎన్నికల బాధ్యతలు నిర్వర్తించాల్సిన ఉద్యోగులు ఒక పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తే, అది రాజ్యాంగబద్ధ బాధ్యతల పట్ల స్పష్టమైన ద్రోహమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ వ్యవస్థను పార్టీ ప్రయోజనాల కోసం ఉపయోగించడం 'ఓటు చోరీ' కాదా? అని ప్రశ్నించారు."దేశమంతా బీజేపీపై వేలెత్తిన కాంగ్రెస్ ఈ రోజు ఖమ్మం జిల్లాలో జరుగుతున్న అధికార దుర్వినియోగంపై ఏమి చెబుతారు? మంత్రి స్థాయిలోనే ఎన్నికల ప్రక్రియలో జోక్యం జరిగితే, సాధారణ ప్రజల ఓటు స్వేచ్ఛ ఎక్కడ నిలుస్తుంది?" అని ఆయన తీవ్రంగా ప్రశ్నించారు. తమ అధికారాన్ని ఉపయోగించి ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసినందుకు వెంటనే ఆయనపై స్వతంత్ర దర్యాప్తు ఆదేశించాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నికల విధుల్లో పక్షపాతంగా వ్యవహరించిన ప్రభుత్వ ఉద్యోగులపై తక్షణ సస్పెన్షన్, విభాగీయ విచారణ ప్రారంభించాలని, ఎన్నికల కమిషన్ కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు."ప్రజాస్వామ్యం మీద దాడి చేస్తే బీజేపీ మౌనం వహించదు. ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు అవసరమైతే చట్టపరమైన ప్రజాస్వామ్యపరమైన పోరాటం చేస్తాము" అని దేవకి వాసుదేవరావు స్పష్టం చేశారు.

# బోల్లేపల్లి ఆదినారాయణకి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు..



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
ఖమ్మం రాపర్తి నగర్ బోల్లేపల్లి రాము తండ్రి ఆదినారాయణ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈరోజు వారి దశదిన ఖర్మ కార్యక్రమానికి హాజరై నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్,మాజీ సుడా ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్,నాయకులు గొల్లపుడి హరికృష్ణ, తాళ్లూరి సృజన్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు మున్సిపాలిటి ఎన్నికల బందోబస్త్‌ను పర్యవేక్షిస్తున్న అడిషనల్ డీసీపీ (అడ్మిన్)




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
కల్లూరు మున్సిపాలిటీలో కొనసాగుతున్న ఎన్నికల నేపథ్యంలో పలు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం సందర్శించి పోలీస్ బందోబస్త్ పర్యవేక్షిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్ పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా నిర్వహిం చేందుకుఅవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకోవాలని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు శాంతియు తవాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఎట్టకేలకు ముగిసిన ఉపసర్పంచ్ వివాదం

**-పంతం నెగగించుకున్నా పైల్వన్..**

**-ముచ్చటగా మూడో వ్యక్తి ఉపసర్పంచ్ గా ఉశీడేనా!**



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

మండల పరిధిలోని సింగరాయు పాలెం గ్రామంలో సుమారు నెల రోజుల గా నడుస్తున్న ఉపసర్పంచ్ ఎన్నిక వివాదం ఎట్టకేలకు బుదవారం ముగిసిశీది .వివరాలు తెలుసుకోవాలని ఉందా... సింగ రాయుపాలెం గ్రామ ప్రజలు ఎంతో రాజకీయ చైతన్యశీ కలిగు న్నారు. మండ లాన్ని శాచించిన వారు లేకపోలేదు. మండలంలోని 27గ్రామపంచాయతీలలో ఎక్కడ లేనివిధంగా ముగ్గురిని ఉపసర్పంచ్ గా మార్చటం మాములువిషయం కాదు.సింగారాయుపాలెం గ్రామంలో 10వార్డులున్నాయి.గత నెల 11న నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ (ఒక వర్గం)బలపరచిన,సిపిఎం పార్టీ అభ్యర్థి సర్పంచ్ గా గెలుపొందిన విషయం తెలిసిందే.ఐన ఉన్న10 వార్డు లలో కాంగ్రెస్ పార్టీ,కూటమి తో 6వార్డు లు సాధించగా,సిపిఎం పార్టీ కూటమితో 4వార్డు లు గెలుపొందారు.....అసలు కథ మొదలైంది ఇక్కడే.కాంగ్రెస్,బీ అర్ ఎస్(ఒక వర్గం),సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ కూటమి తో 6వార్డు లను గెలిచారు.సిపిఎం,బీ అర్ ఎస్ (ఒక వర్గం) కూటమి తో 4వార్డు లు గెలిచి సర్పంచ్ అభ్యర్థిని గెలిపించుకున్నారు. అంతవరకుబాగానే ఉంది ఉపసర్పంచ్ పదవి కోసం కాంగ్రెస్ పార్టీ తరుపున గెలిచిన మట్ట వెంకటేశ్వర్లు సిపిఎం కూటమి వైపుకు వెళ్లి అనూహ్యంగా ఉపసర్పంచ్ అయ్యారు.అతనిపై కాంగ్రెస్ పార్టీ,కూటమి వర్గం అభ్యంతరం తెలపటంతో ఆనోటా ఈనోటా విన్న మట్ట వెంకటేశ్వర్లు పదవికి రాజీనామ చేసారు.తదుపరి నాడు మాస్ లైన్ అభ్యర్థి గా వున్న మేడి కొండల రావుని ఉపసర్పంచ్ గా ఎన్నుకున్నరు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఉపసర్పంచ్ ఎన్నికపై అభ్యంతరం తెలిపారు.ఉపసర్పంచ్ ఎన్నికపై గ్రామంలో గత మూడు




రోజులుగా వివాదాలు చోటుచేసుకున్నాయి.కాంగ్రెస్,బీఅర్ఎస్,మాస్ లైన్ కూటమికి పైల్వాన్ గా వ్యవహరించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఏలూరి శ్రీనివాస రావు తనదైన శైలిలో చక్రం తిప్పి వివాదానికి ముగింపు పలికారు.కాంగ్రెస్ కూటమి లో బీఆర్ఎస్ పార్టీ తరుపున గెలుపొందిన సురభి చిన్నకృష్ణ ను ఉపసర్పంచ్ గా ఎన్నుకొవడంతో వివాదానికి తెరపడింది.నెలరోజుల వ్యవధిలోనే ముచ్చటగా మూడో వ్యక్తినీ ఉపసర్పంచ్ గా ఎన్నుకున్న సురభి పూర్తిగా కొనసాగేనావేచి చూడాలి.

# స్వల్ప ఘర్షణలతో ముగిసిన పోలింగ్

**- 19, 47 డివిజన్లో సిపిఐ కాంగ్రెస్ పార్టీని మధ్య ఘర్షణలు**

**- 74. 19% పోలింగ్**





**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కి తొలిసారిగా జరిగిన ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీ నాయకులు కార్యకర్తలు మధ్య స్వల్ప ఘర్షణ చోటు చేసుకున్నాయి. కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో ముమ్మరంగా పోలింగ్ జరిగినప్పటికీ పాల్వంచలో ప్రాంతంలోని 47వ డివిజన్, రామవరం లోని 19వ డివిజన్ పరిధిలో టిఆర్ఎస్ సీపీఐ కాంగ్రెస్ పార్టీల మధ్యలో ఘర్షను చోటుచేసుకుంది. ఒకానొక దశలో ఎర్రచక్క ధరించి పోలింగ్ బూత్ వద్ద కనిపించిన సిపిఐ కార్యకర్తలు ఎర్ర చొక్కా తీసేయాలంటూ కానిస్టేబుల్ సదురు కార్యకర్తను బెదిరించిన ట్లు సమాచారం. ఈ విషయం ఎమ్మెల్యే కోనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాష కు సమాచారం అందడంతో హుటా హుటిన రామవరం ప్రాంతానికి వెళ్లారు. ఎమ్మెల్యే కూనంనేని పోలి ంగ్ బూత్ వద్ద బుద్ధులు నిర్వహి స్తున్న కానిస్టేబుల్ ని విషయం అడిగి తెలుసుకున్నారు. దీంతో ఆ కానిస్టేబుల్ తమకు డీఎస్పీ నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్న ందున



తాను ఆ విధంగా అన్నానని తెలిపారు. దీంతో ఆగ్రహించిన ఎమ్మెల్యే అదే పోలింగ్ బూత్ వద్ద నుంచి డిఎస్పి కి ఫోన్ ద్వారా సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఇరువురి మధ్య కొంత ొమంది జరిగిన విషయాలపై స్పష్టత రావడంతో ఆ ఎర్రచక్క వివాదం సద్దుమణిగింది. పాల్వంచన 47వ డివిజన్లో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలో నాయకుల మధ్య ఒక మహిళ ఓటు వేసే విషయంలో రెండు పార్టీలకు మధ్య అవగాహన లేకపోవడంతో గొడ వలు జరిగాయి. ఆ రెండు పార్టీల నాయ ుకులు జోక్యం చేసుకొని ఇరువు వర్గాలకు సర్ది చెప్పారు. మొత్తం మీద కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్కు జరిగిన ఎన్నికల్లో ఓటర్లు ఎవరికి వారు ఓటర్లు పోలింగ్ బూతులు వద్దకు వెళ్లి తమ ఓటు హక్కును





వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో 1,34, 775 మంది ఓటర్లకు కాను99, 992 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ స్టేషన్లో వద్ద రాజకీయ పార్టీలకు సంబంధించి అభ్యర్థులు, వారి అన్యాయాలు పెద్ద ఎత్తున చేరుకోవడంతో పోలీసులు వారిని అదుపు చేసేందుకు కొంత శ్రమకు గురయ్యారని చెప్పక తప్పదు. కొత్తగూడెం, పాల్వంచ డిఎస్పీలు సిఐలు ఎస్ఐలు సిబ్బందితో శాంతి భద్రతలను పర్యవేక్షించారు.

# కనీస పెన్షన్ 9000 అమలు చేయాలి

**-పెండింగ్ ణూ లు వెంటనే విడుదల చేయాలి.**

**-ఖమ్మం ఈపీఎఫ్ కార్యాలయం ముందు మూడో రోజు - TAPRPA ధర్నా ,ర్యాలీ.**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

జూూ 95 పెన్షనర్లకు కనీస పెన్షన్ 9000 అమలు చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ TAPRPA ఖమ్మం జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఆల్ ఇండియా యునైటెడ్ యాక్షన్ కమిటీ ఆఫ్ EPS పెన్షనర్స్ అసోసియేషన్స్ పిలుపుమేరకు బుధవారం జిల్లా అధ్యక్షులు ఎల్ గోపిచంద్ అధ్యక్షతన జూఖీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ TAPRPA రాష్ట్ర బాధ్యులు శ్రీరాములు మాట్లాడుతూ నిత్యావసర ధరలు పెరుగుదలతో ఈపీఎస్ - 95 పెన్షనర్స్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస పెన్షన్ 9000 పెంచడంతోపాటు పెండింగ్ DA ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 2014లో జారీచేసిన నోటిఫికేషన్ -609 ను తక్షణమే రద్దు చేయాలని గరిష్ట పెన్షన్ పరిమితిని పెంచాలని కోరారు. పెన్షనర్స్ కు ఉచిత వైద్యం, రవాణా సౌకర్యాలు కల్పించాలని పెన్షన్ నిధుల ప్రైవేటీకరణ ను నిలిపివేయ వలసిందిగా విజ్ఞప్తి చేశారు. పాలేరు డివిజన్ అధ్యక్షులు ఏటుకూరు రామారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా కమిటీలు వేస్తూ పత్రిక ప్రకటనలకు పరిమితమై జూూ పెన్షనర్స్ ను నిర్లక్ష్యం చేస్తుందని ఎన్ని పోరాటాలు విజ్ఞప్తులు ధర్నాలు చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరిలో మార్పు రాకపోవడం శోచనీయం అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఆలోచించి పెన్షన్ ను 9000 పెంచాలని లేనిపక్షంలో దేశవ్యాప్త ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ ధర్నాలో జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం నాగేశ్వరావు మాట్లాడుతూ EPS పెన్షనర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని నిధుల మళ్లింపును అరికట్టి రిటైర్డ్ ఉద్యోగుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో TAPRPA జిల్లా కోశాధికారి TN రావు ఉపాధ్యక్షులు నెల్లూరు వీరబాబు జిల్లా కార్యద ర్శులు సిహెచ్ భాస్కర్



రెడ్డి,ఝాన్సీ, భాస్కరరావు, కె.వి. రామారావు, వై రవికుమార్, కిలారు కుటుంబరావు, వై మధుసూదన్ రావు, గణపతి, స్వామి, అంజయ్య, పగడాల నాగేశ్వరరావు రాంమెహను రామకృష్ణ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు జూఖీ కార్యాలయం నుండి రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం ఈపీఎఫ్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు.